# పరమాణు నిర్మాణము - ఆశ్చర్యం

పల్లవి : చిన్నదైన పరమాణువూ
మధ్యలోన ఓ కేంద్రకం
దాని చుట్టు ఎన్నో కక్ష్యలు
ఎంతో అద్భుతం
సౌరమండలం నందలి
గ్రహగమనం మాదిరి
కక్ష్యల్లోన ఎలక్ట్రాన్లు తిరుగును
ఎంతో అద్భుతం
కేంద్రకంలో ప్రోటానులు
వాటి మధ్య న్యూట్రానులు
భారమంత దాదాపుగా
న్యూక్లియాన్ల భారమే
అమోఘం పరమాణు నిర్మాణము
ఆశ్చర్యం పరమాణు నిర్మాణము ॥చిన్నదైన॥

చరణం: ఎలక్ట్రాన్ అనేదుంది
ఋణావేశముంటుంది
కేంద్రకం చుట్టూరా
స్థిర కక్ష్యలో తిరిగేస్తుంది
ప్రోటాన్ అనేదుంది
ధనావేశముంటుంది
కేంద్రకం లో ఉండి
ఎలక్ట్రాన్ను తిప్పేస్తుంది
ధనావేశం కలిగున్న
ప్రోటానుల మధ్య
వికర్షణ తగ్గించుటకు
న్యూట్రాన్లు కదా ఉన్నవీ
అమోఘం పరమాణు నిర్మాణము
ఆశ్చర్యం పరమాణు నిర్మాణము ॥చిన్నదైన॥

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

రచన
వి.నాగమూర్తి

IGNITE PHYSICS
THINK BETTER
ignitephysics.weebly.com